జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 29 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6

## ఆన్ లైన్ ట్రేడింగ్ లో రూ.1.48 కోట్లు పోగొట్టుకున్న భద్రాద్రివాసి

- అప్రమత్తంగా ఉండాలంటున్న భద్రాచలం ఎఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**భద్రాచలం, నవంబర్ 28, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ఓ మహిళతో పరిచయం పెంచుకొని ఆమె సహకారంతో ఆన్ లైన్ ట్రేడింగ్ లో పెట్టుబడులు పెడుతూ రూ.1,48,79,00 కోట్లు పోగొట్టుకున్న సంఘటన ఇది. సదరు వ్యక్తి మూడు నెలల క్రితం ఫేస్ బుక్ లో ఒక మహిళతో పరిచయమైంది. దీంతో ఆమె ఫినాల్ టోగ్లోబాల్ అనే లింక్ లో వ్యాపారం చేస్తున్నానని, అధిక లాభాలు వస్తున్నాయని ఆ వ్యక్తిని నమ్మించి దీంతో ఆమె తాను వ్యాపారం చేసిన లింక్ లో తనను కూడా వ్యాపారం చేయమని కోరింది. దీంతో ఆ వ్యక్తి తొలుత రూ.50 వేలు పెట్టుబడి పెట్టగా రూ.15 వేలు లాభం చూపించారు. అలాగే పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టాలని కోరగా ఆ వ్యక్తి మరోసారి

మిగతా 2 లో...



# తెలంగాణ ఉద్యమ ఊపిరి..
# దీక్షా దివస్

2 లో..

## 'దీక్ష దివస్' కు నేటికీ 16 ఏళ్లు..

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

- ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మలుపు తిప్పిన దీక్ష
- 29 నవంబర్ 2009 న ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న కేసీఆర్
- తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ముందుకు
- 11 రోజులపాటు ఉద్యమం తీవ్ర రూపం
- ప్రస్తుతం రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల పోరు
- దీక్ష దివస్, విజయోత్సవ సభలతో వేడెక్కుతున్న రాష్ట్ర రాజకీయం

ఉమ్మడి రాష్ట్ర పాలనలో మగ్గుతు.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై జరుగుతున్న ఉద్యమానికి ఊపిరిగా నిలిచింది దీక్ష దివస్. స్వరాష్ట్ర ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు జరుగుతున్న.. అవేమి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై ఇంతటి ప్రభావితాన్ని చూపలేక పోయాయి. తొలిదశ ఉద్యమంలో ఎంతోమంది సమిదులై.. మలిదశ పోరాటంలో వందల మంది ప్రాణ త్యాగాలు చేసినవన్ని కలగలిపి 'దీక్ష దివస్' పేరిట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాయి. అప్పటికే మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి ఉవ్వెత్తున కొనసాగుతు రాష్ట్రమంతా ఏకమవుతుంది.

## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 28, ప్రజాజ్యోతి:** డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ విశ్వవిద్యాలయంలో ని అన్ని విభాగాలను సంబంధిత శాఖల ఇంజనీరింగ్, రోడ్లు–భవనాలు, విద్యుత్, పోలీస్ శాఖ, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పనుల పురోగతి, భద్రతా చర్యలు, నిర్వహణ వంటి అంశాలపై అధికారుల నుండి వివరణలు కోరారు. శిలాఫలకం ఏర్పాటు, ఆవరణ అభివృద్ధి, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, సందర్శకుల కోసం ఏర్పాటు చేయాల్సిన మార్గదర్శక బోర్డులు, పార్కింగ్ స్థలాలు, స్టేజీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యాల తనిఖీ వంటి అంశాలను

మిగతా 2 లో...

## డాక్టర్ నిర్లక్ష్యం...పసికందు మృతి..!

- డాక్టర్ అక్కడ...వైద్యం ఇక్కడ...?
- పసికందు మృతితో ఆస్పటల్ లేదుట బంధువులు ఆవేదన....
- శ్రీ విజయ నర్సింగ్ హోమ్‌లో నిర్లక్ష్యం... పాల్వంచలో కలకలం

వైద్యురాలి నిర్లక్ష్యం తో పాటు సిబ్బంది అలసత్వం కారణంగా ఒక పసికందు మృతి చెందిన సంఘటన శుక్రవారం పాల్వంచ పట్టణంలోని ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్ లో వెలుగు చూసింది ఇందుకు సంబంధించిన వివరాలు పసికందు తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి.

**పాల్వంచ(టౌన్), నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** పాల్వంచ పట్టణంలోని శ్రీ విజయ నర్సింగ్ హోమ్‌లో చోటుచేసుకున్న శిశు మరణం కలకలం రేపుతోంది. 24 ఏళ్ల గర్భిణీ కుంజా భవాని ప్రసవ వేదనలతో ఆసుపత్రిలో చేరినా,




మిగతా 2 లో...

## పనిమనిషి ముసుగులో దొంగతనం

- దొంగతనం చేసిన బంగారం, వెండి వస్తువులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్పి రెహమాన్





**కొత్తగూడెం, నవంబర్ 28(ప్రజా జ్యోతి) :** యజమాని ఇంట్లో దొంగతనం చేసిన మహిళ ఆమెకు సహకరించిన నిందితులను సుజాత్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి కొత్తగూడెం డిఎస్పి తెలిపిన వివరాల ప్రకా రం..వేకులగడ్డ గ్రామంలోని లింగం మాల కొండ రెడ్డి ఇంట్లో పనిచేసే సుజాతనగర్ గ్రామానికి చెందిన కావేటి కృష్ణవేణి అను మహిళ గత మూడు సంవత్సరాల నుండి ఆ ఇంట్లో పనిచేస్తూ నమ్మకంగా ఉంటూ ఇంటి యజమానికి తెలియకుండా ఆ ఇంట్లో కబోర్డ్ లోదాచిన సుమారు 7139 గ్రాముల వెండి వస్తువులను మరియు 11.9 గ్రాములు గల బంగారపు వస్తువులను దొంగలించి అ వస్తువులను కృష్ణవేణి, ఆమె భర్త అయిన కావేటి రాంబాబు కలిసి కొత్తగూడెం చిన్న బజారులోని బంగారం షాప్ ముందు గోల్డ్ మరియు సిల్వర్ రిపేర్ వర్క్ చేసే గాలిపెల్లి మాధవాచారి, ఉప్పుల శోభన్ చారి అను ఇద్దరు వ్యక్తుల ద్వారా చిన్న బజార్లోని విజయదుర్గ జువెలరీ షాపు, మారుతి కోల్డ్ వర్క్ షాప్, రశ్మిత గోల్డ్ వర్క్ షాప్. శ్రీ రాజరాజేశ్వరి గోల్డ్ వర్క్ షాప్ లలో అమ్మినారు, లింగమాల కొండారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దొంగతనం చేసిన కృష్ణవేణిను, అందుకు సహకరించిన ఆమె భర్త రాంబాబును, అదే విధంగా అ దొంగ వస్తువులను అమ్మిన మాధవాచారి మరియు శోభన్ దారీసు, గోల్డ్ షాప్ యజమానులను శుక్రవారం చుంచుపల్లి సీఐ అరెస్టు చేసి వారి వద్ద నుండి కేసు యొక్క బంగారం మరియు వెండి సామాన్లను స్వాధీనపరచుకోవడం జరిగింది. నిందితులైన కావేటి కృష్ణ వేణి,కాపేటి రాంబాబు, గాలిపెల్లి మాధవాచారి, ఉప్పల శోభన్, కోటపల్లి గురునాథ్, బసవపాత్రుని అమర్నాధ్, పొడిశెట్టి రాజేంద్రప్రసాద్,రౌతు సన్యాసి రావు అరెస్ట్ చేశారు.ఈ కేసును చేదించి నిందితుల వద్ద నుండి బంగారం మరియు వెండి సొమ్మును రికవరీ చేసిన చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లను , సుజాతనగర్ ఎస్సె రమాదేవిని, మరియు సుజాతనగర్ సిబ్బందినీ, క్లూస్ టీం సిబ్బంది అయిన శోభన్ ను, డిఎస్పి ప్రత్యేకంగా అభినందించరు.

## ఆన్ లైన్ ట్రేడింగ్ లో రూ.1.48 కోట్లు పోగొట్టుకున్న భద్రాద్రివాసి

(మొదటి పేజీ తరువాయి...)

రూ.32 లక్షలు పెట్టుబడి పెట్టారు. దీంతో అతని ట్రేడింగ్ ఖాతాలో రూ.2,40,80,760కోట్లు అతని ఖాతాలో జమైనట్లు చూపించారు. కాని అవి విత్ డ్రా చేయడానికి ప్రయత్నిస్తే భారత కరెన్సీలోకి మార్చాలంటే ప్రాసెసింగ్ ఫీజు , పన్నులు కలిపి మొత్తం రూ.1,16,79,000 ఖర్చవుతుందని ఆ మహిళ నమ్మించ, ఇంది. దీంతో ఆమె చెప్పిన ఖాతాకు పలుమార్లు రూ.1,48, 79,000 పంపాడు. అనంతరం అతను డబ్బు గురించి అడిగినప్పుడు ఆమె సరిగా స్పందించకపోవడంతో తాను మోసపోయానని గ్రహించాడు. దీంతో ఆ వ్యక్తి సైబర్ క్రైం పోలీసులతో పాటు భద్రాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆమెకు సంబంధించిన వివరాలు సైబర్ క్రైం అధికారులు తీసుకొని వివిధ ఖాతాల్లో ఉన్న రూ.7,58,000 నగదును మాత్రం విత్ డ్రా చేయకుండా నిలిపివేసారు. కాగా పోలీసులు మాత్రం ముందుగా సంప్రదించి ఉంటే అంతకంటే ఎక్కువ మొత్తంలో డబ్బు నిలిపివేసి ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎఎస్పీ డాక్టర్ విక్రాంత్ కుమార్ సింగ్ విలేకరర్లతో మాట్లాడుతూ పట్టణంలో ఇటీవల జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బెటింగ్, కేవైసీ అప్ డేట్, ఆన్ లైన్ ట్రేడింగ్, షేర్ మార్కెట్ యాప్ ల జోలికి వెళ్లద్దొని, అలాగే ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఊపిరి.. దీక్షా దివస్

**ఉమ్మడి రాష్ట్ర పాలనలో మగ్గుతు.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై జరుగుతున్న ఉద్యమానికి ఊపిరిగా నిలిచింది దీక్ష దివస్. స్వరాష్ట్ర ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఉద్యమాలు జరుగుతున్న.. అవేమి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై ఇంతటి ప్రభావితాన్ని చూపలేక పోయాయి. తొలిదశ ఉద్యమంలో ఎంతోమంది సమిదులై.. మలిదశ పోరాటంలో వందల మంది ప్రాణ త్యాగాలు చేసినవన్ని కలగలిపి 'దీక్ష దివస్' పేరిట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాయి. అప్పటికే మలిదశ ఉద్యమాన్ని ప్రారం భించి ఉవ్వెత్తున కొనసాగుతు రాష్ట్రమంతా ఏకమవుతుంది. అదేసమ యంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై సంక ల్పించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అమరణ నిరాహార దీక్షకు పునుకు న్నాడు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలం గాణ ప్రాంతానికి ఏళ్ల తరబడి జరుగు తున్న అన్యాయానికి అంతిమ తీర్పు తేలాల్సిందేనని దీక్ష పూనారు. 'తెలం గాణ వచ్చుడో– కెసిఆర్ సచ్చుడో' అనే నినాదంతో ప్రారంభించిన ఈ ఆమరణ నిరాహారదీక్ష తెలంగాణ రాష్ట్ర కలలకు దిక్సూచిగా మారింది. 2009 నవంబర్ 29 నా మొదలై డిసెంబర్ 9న ముగిసిన ఈ 'దీక్ష దివాస్' ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అంశాన్ని కేంద్రంచే ప్రకటించేలా చేశాయి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 28, (ప్రజాజ్యోతి):**

### ♦ అన్యాయాన్ని నిరసిస్తూ..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్నినిరసిస్తూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నోఏళ్లుగా తెలంగాణవాదులు ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. ఉపశమన చర్యలతో కేంద్రం, రాష్ట్రప్రభుత్వాలు ఈ ఉద్యమాలను చల్లార్చి అణిచివేత యత్నాలనుతీవ్రతరం చేస్తోంది. అయితే కాలంగడుస్తున్న కొద్దీ మరో ఉద్యమం పురుడుపోసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనేధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమతి (టిఆర్ఎస్) పార్టీ స్థాపకుడు కేసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఉవ్వెత్తుల తెరలేపాడు. ఆ ఉద్యమం జరుగుతున్న క్రమంలోనే తెలంగాణ వచ్చుడో... కేసిఆర్ సచ్చుడో అన్ననినాదంతో 2009, నవంబరు 29 ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు.

### ♦ అడ్డంకులతోనే ఆమరణ నిరాహార దీక్ష..

ఆరోజు దీక్షకు పూనుకున్న కేసీఆర్ కరీంనగర్ లోని ఉత్తర తెలంగాణ భవన్ నుండి సిద్దిపేటలోని రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన దీక్షా స్థలం వద్దకి బయల్దేరారు. అయితే మధ్య మార్గం లోనే కేసీఆర్ వాహనంను.. కరీంనగర్, మానేరు బ్రిడ్జ్ సమీపంలోని అలుగునూరు చౌరస్తాలో పోలీసు బలగాలు, రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టారు. బలవంతంగా అతనిని అడ్డుకొని వాహనం నుంచి కిందికి దింపారు. అయితే ఎలాంటి అడ్డంకులకు ఆందోళన చెందకుండా రోడ్డుమీదే కెసిఆర్ ధర్నా చేస్తుండడంతో అతనిని ఖమ్మం జైలుకు తరలించారు. దీంతో జైలులోనే కెసిఆర్ తన దీక్షను ప్రారంభించారు.

### ♦ ఉద్యమాన్ని మలుపుతిప్పిన 11 రోజులు..

2009నవంబర్ 29న ఖమ్మం జైలులో కేసీఆర్ ప్రారంభించిన ఆమరణ నిరాహార దీక్ష, తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ప్రజా పోరాటాన్ని చారిత్రాత్మక మలుపుతిప్పింది. మొదటి రోజునుండే ప్రజల్లో ఉద్వేగం పెరిగి, ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా చెలరేగింది. దీక్ష రెండో రోజున, డిసెంబరు 1న, "నేను లేకున్నా ఉద్యమం కొనసాగాలి" అంటూ కేసీఆర్ చేసిన ప్రకటన ప్రజల్లో మరింత ఆవేశాన్ని రేపింది. వెంటనే డిసెంబరు 2న పార్లమెంట్ లో ఎల్కే అద్వానీ కేసీఆర్ దీక్షను ప్రస్తావించడంతో ఉద్యమం జాతీయస్థాయిలో చర్చనీయాంశమైంది. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడంతో డిసెంబరు 3న నిమ్స్ కు తరలించారు. అక్కడే డిసెంబరు 4న "తెలంగాణ వస్తే జైత్రయాత్ర, లేకపోతే నా శవయాత్ర" అని ఆయన చేసిన ప్రకటన తెలంగాణ ప్రజల్లో ఆవేశాన్ని మరింత రెట్టింపు చేసింది. డిసెంబరు 5న వెంకటస్వామి, చిరంజీవి, చంద్రబాబు నాయుడు సహా పలువురు నేతలు కలసి దీక్ష విరమించాలని కోరినా కేసీఆర్ నిరాకరించారు. ఇదిలా ఉండగా, డిసెంబరు 6న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ 14(ఎఫ్) రద్దు చేస్తూ తీర్మానం చేసింది. 7న జరిగిన అఖిల పక్ష సమావేశంలో అన్ని పార్టీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. ఉద్యమ దిశ స్పష్టమవుతున్న వేళ, డిసెంబరు 8న సోనియా గాంధీ తెలంగాణపై నిర్ణయానికి రాగా, 9న కాంగ్రెస్ కోర్ కమిటీ వరుసగా ఐదు సార్లు సమావేశమైంది. చివరకు సోనియా సూచనపై కేంద్ర హోంమంత్రి చిదంబరం "తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను ప్రారంభిస్తున్నాం" అని దేశ ప్రజలకు ప్రకటించారు. ఈ ప్రకటనతో 11 రోజుల సుదీర్ఘ నిరాహార దీక్ష విజయవంతమైందని భావించిన కేసీఆర్ దీక్షను విరమించారు. అయితే దీక్ష రోజులంతా కేసీఆర్ ఆరోగ్యం విషమిస్తోందన్న సమాచారం వెల్లవెత్తడంతో తెలంగాణ అంతటా భారీ నిరసనలు, బంద్ లు జరిగాయి. రోడ్లు, బస్సులు, రైళ్లు నిలిచిపోయాయి. న్యాయవాదులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు.. ఇలా నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలంతా ఒకే శబ్దంగా "జై తెలంగాణ" నినాదం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు కూడా నిరసనల్లో భాగమయ్యాయి.

### ♦ అధికార, ప్రతిపక్ష పోరు..

కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు నేటితో 16 సంవత్సరాలు పూర్తవుతున్నవేళ, ఈ "దీక్ష దివాస్" అంశం మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా నిలుస్తోంది. తెలంగాణ ఏర్పడి 11 ఏళ్లు గడిచినా, గత ఏడాది నుంచి బీఆర్ఎస్ నాయకులు ఈ రోజును మరలా ప్రజా చైతన్య వేదికగా ముందుకు తెస్తుండడం రాజకీయ విశ్లేషకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ముఖ్యంగా, కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది సంవత్సర పాలన సందర్భంగా డిసెంబర్ 1 నుండి 7 వరకు విజయోత్సవాలు జరిపేందుకు సిద్ధమయిన సమయంలో — బీఆర్ఎస్ మాత్రం అప్పుడు రెండు రోజుల ముందే దీక్ష దివాస్ కార్యక్రమాలు ప్రారంభించి, డిసెంబర్ 9న ముగింపు పలుకుతామని ప్రకటించడం ఈ పోరుకు ప్రత్యేక కోణాన్ని తెచ్చింది. ఈ సంవత్సరం కూడా ఇదే ధోరణి కొనసాగుతుండగా, అధికార–ప్రతిపక్ష పార్టీల మధ్య జరుగుతున్న ప్రచార పోటీ మరింత బహిరంగమై, ప్రజా వేదికలపై నేరుగా ప్రతిఫలిస్తోందని స్పష్టమవుతోంది. తెలంగాణ ఏర్పాటుకు దారితీసిన చారిత్రక దీక్షను బీఆర్ఎస్ మళ్లీ రాజకీయ అజెండాగా ముందుకు తెస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలన విజయాలను ప్రజల్లో బలంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇలా, "దీక్ష దివాస్" — ఒకప్పుడు తెలంగాణ ఉద్యమానికే చిహ్నమైన ఈ రోజు — ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో అధికార–ప్రతిపక్ష పోరాటానికి కొత్త రంగు అద్దుతూ, పంచాయితి ఎన్నికల దిశలో ప్రచార యుద్ధానికి వేదికగా మారింది.

## డాక్టర్ నిర్లక్ష్యం...పసికందు మృతి!

(మొదటి పేజీ తరువాయి...)



సమయానికి వైద్య సేవలు అందకపోవడంతో బిడ్డ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**గంటల తరబడి డాక్టర్ కోసం నిరీక్షణ... బిడ్డ మృతి.**

కుటుంబసభ్యుల వివరాల ప్రకారం భవానిని నవంబర్ 26 ఉదయం 4.30 గంటలకు అడ్మిట్ చేశారు. డెలివరీ డేట్ ఈ నెల 30 కాగా,ముందుగానే వేదనలు రావడంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తీసుకు వచ్చారు.ఉదయం 7 గంటలకు ఆపరేషన్ థియేటర్‌కు సిద్ధం చేసినప్పటికీ,డాక్టర్ మాత్రం ఉదయం 9.30 గంటలకు మాత్రమే వచ్చారని బంధువులు వాపోయారు. ఈ ఆలస్యమే శిశువును బలి తీసుకున్నదని వారు ఆరోపిస్తున్నారు.

**ఫీజు కడితేనే డిశ్చార్జ్... ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం.**

శిశు మృతితో శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చాల్సిన సమయంలో,ఆసుపత్రి యాజమాన్యం ఫీజు పూర్తిగా చెల్లిస్తేనే రోగిని డిశ్చార్జ్ చేస్తామంటూ పట్టుబట్టినట్లు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనితో ఆసుపత్రి ఎదుట ఉద్రిక్తత నెలకొంది.ఇద్దరు ఆడపిల్లల తల్లికి మరోసారి విషాదం.భవాని–కార్తీక్ దంపతులకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండగా,మూడో సంతానంగా మగబిడ్డ పుడతాడన్న ఆశతో ఎదురు చూస్తున్న కుటుంబానికి ఈ ఘటన తీవ్ర మనస్తాపం మిగిల్చింది.

**"24/7 సేవలు పేరుకే" – స్థానికుల ఆరోపణలు.**

స్థానికులు మరో కీలక ఆరోపణ చేస్తూ"24/7 సేవలు అని బోర్డులు పెట్టి, అసలు డాక్టర్లే లేని పరిస్థితి.ఒకే డాక్టర్ రెండు హాస్పిటళ్లలో పనిచేస్తున్నారనే ప్రచారం ఉంది. హాస్పిటల్ వ్యవహారాలను డాక్టర్ భర్తే చూస్తున్నాడని వినిపిస్తోంది"అని తెలిపారు.ఈ ఆరోపణలపై ఆసుపత్రి స్పందన ఇంకా వెలువడలేదు.

తక్షణ విచారణకు ప్రజల డిమాండ్.పేదల ప్రాణాలతో ఇలా ఆటలు ఆడే ఆసుపత్రులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,జిల్లా వైద్యశాఖదేనా నిర్లక్ష్యం అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బాధ్యులపై వెంటనే దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని బంధువులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ పరిశీలించారు, లోటుపాట్లు ఏవైనా ఉన్న వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగిందని , అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు, విశ్వవిద్యాలయం సుందరీకరణలో భాగంగా మొక్కలు నాటడం, ప్రాంగణ పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలు, శానిటేషన్ ఏర్పాట్లు పూర్తి చేసి, ముఖ్యమంత్రి పర్యటన నాటికి ప్రమాణాలకు అనుగుణంగా ఉండేవిధంగా చూడాలన్నారు, పర్యటన రూట్ మ్యాప్ తుది రూపు, ట్రాఫిక్ సర్దుబాట్లు, అగ్నిమాపక చర్యలు, వైద్య బృందాల నియామకం, వీఐపి ప్రోటోకాల్ అమలు, వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల షెడ్యూల్లో బీసీలకు అన్యాయం

- బీసీ సంఘం కన్వీనర్ లక్కినేని సురేందర్



**టేకులపల్లి,నవంబర్28,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ విడుదల చేసిన స్థానిక ఎన్నికల షెడ్యూల్లో జనరల్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని టేకులపల్లి మండలం బీసీ సంఘం కన్వీనర్ లక్కినేని సురేందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోతులూరి వీర బ్రహ్మేంద్ర ఆలయం ప్రాంగణంలో అత్యవసరంగా ఏర్పాటుచేసిన బీసీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ టేకులపల్లి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో జనరల్, వార్డులను ఎస్టీలకు, ఎస్టి వార్డులను జనరల్ అభ్యర్థులకు కేటాయించారాని అన్నారు.అంతేకాక జనరల్ స్థానాలు కావడం వలన ఎస్టీలు కూడా అవార్డులకు పోటీ చేసే అవకాశం ఉన్నందున జనరల్ అభ్యర్థులు పోటీ చేసిన గెలిచే అవకాశం లేదని వారు వాపోయారు. ఈ పరిస్థితిని అర్థం చేసుకుని జనరల్ అభ్యర్థులకు న్యాయం చేసేందుకు అన్ని పార్టీల అగ్ర నాయకులు పునర్ ఆలోచించాలని వారు కోరారు. జనరల్ స్థానాలలో జనరల్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలని ఆయన కోరారు.

**నేడే బీసీ సంఘం సమావేశం :** శనివారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని బ్రహ్మగారి గుడి వద్ద బీసీ సంఘం, మైనార్టీ,ఓసి సంఘాల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశంలో ఎన్నికల గురించి అన్ని కుల సంఘాల నాయకులతో చర్చించి తదుపరి కార్యచరణ చేపట్టనున్నట్లు బీసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్. లక్ష్మయ్య, టీ.బిక్షమయ్య, ఎ.వెంకటేశ్వర్లు,చిన రాజేశ్వర రావు,రమేష్, రాజు, ఎ.రాజు, కే.సురేష్,చిర్ర వెంకటయ్య,మెంతేన ప్రభాకర్,సంజీవ రావు,నెల్లూరి ప్రకాష్, రేణుక ,కె. వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం అభివృద్దే కూటమి ఏజెండా

- భద్రాచలం పంచాయతీలో నిధుల అవినీతిపై విచారణ జరిపిస్తాం
- తొమ్మిదేళ్ల కాలంలో అభివృద్ధి అంటే కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది
- భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు
- విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ కూటమి పక్షాల వెల్లడి




**భద్రాచలం, నవంబర్ 28,ప్రజాజ్యోతి :** భద్రాచలం గ్రామ పంచాయతీలో అనేక ఏళ్లుగా జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరపడంతో పాటు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన అభివృద్ధి పనులను పట్టణమంతా విస్తరిస్తామని బీఆర్ఎస్ సీపీఎం, గోండ్వాన దండకారణ్య సమితి నాయకులు మానె రామకృష్ణ, ఏజే రమేష్, గుండు శరత్‌బాబులు పేర్కొన్నారు. శుక్రవారం భద్రాచలంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కూటమి సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భద్రాచలం అభివృద్ధి కోసమే తాము కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్తున్నామని, తాము నిర్దేశించుకున్న ఏజెండాలోని అభివృద్ధి పనులను తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీల్లో మౌళిక సమస్యల పరిష్కారం, పట్టణంలో విద్యుద్దీకరణ సమస్యలపై మరింత దృష్టిసారిస్తామన్నారు. అలాగే గోదావరి స్లూయిస్ల సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. మన గ్రామ అభివృద్ధి, మన పరిపాలన నినాదంతో ఎన్నికలకు వెళ్తున్నామని, ప్రజా సమస్యలపై పోరాడే పార్టీలతో పెట్టు కున్నామని వివరించారు. పుణ్యక్షేత్రమైన భద్రాచలం రామాలయంకు సంబందించి అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని, పట్టణంలో రోడ్లు, సెంట్రల్ లైటింగ్ అని శిలాఫలాలు ఏర్పాటు చేసారు తప్ప అభివృద్ధి పనులకు నిధులివ్వలేదన్నారు. మా కూటమి ఏర్పడితే ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకొస్తామని పే ర్కొన్నారు. ప్రజలకు అన్ని విధాల చేరువయ్యేందుకే తాము కూటమిగా ఏర్పడి స్థానికలకు వెళ్తున్నామని, భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాయలంలో అవినీతి పేరుకుపోతోందని దానిని అరికట్టాలంటే కూటమి పాలకవర్గం ఏర్పడాలని కోరారు. ప్రజలంతా తమ కూటమి సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూటమి నాయకులు కోటగిరి ప్ర బోద్ కుమార్, ఆకోజు సునీల్, గడ్డం స్వామి, ఎంబి నర్సారెడ్డి , ప్రదీప్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పిలుపు





**టేకులపల్లి,నవంబర్28,ప్రజాజ్యోతి:** స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాచాటాలని నియోజవర్గం కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ అన్నారు. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్, రాంపురం,ప్రేగల్లపాడు,కొత్త తండా (పి)పంచాయతీల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల, గ్రామస్తులతో ముఖ్య సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ పాల్గొని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకు లందరూ కలిసి కట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహం చెందవద్దని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందడుగులు వేస్తుంది. ఇందిరమ్మ ఇళ్ళు,ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇలా మారెన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతి



**కొత్తగూడెం,నవంబర్ 28(ప్రజా జ్యోతి ):** కొత్తగూడెం ఓబిసి ఆధ్వర్యంలో శ్రీ మహాత్మాజ్యోతిరావు పూలే 135 వర్ధంతిని గాంధీ కాలనీ నందు శుక్రవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించరు.ఈ కార్యక్రమంలో పీఎం విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్, బిజెపి సీనియర్ నాయకులు ఆకుల నాగేశ్వర రావు గౌడ్. బిజెపి సీనియర్ నాయకులు కొదమ సింహం పాండురంగ చారి. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు రాజమౌళి, సువర్ణ కంటి మోహన్ రావు గౌడ్, భూక్య రాజేష్ నాయక్,తెల్లం నరసింహారావు దొర, నిమ్మటూరి రామారావు, గౌడీ సంపత్ గౌడ్, కూరపాటి రామారావు, సతీష్ గౌడ్,సురేష్, పేంటీ శ్రీకాంత్,వర్మ, ఉబ్బనపల్లి వినీల్ కుమార్,కొల్లూరు నాగభూషణం, శ్రీధర్, ప్రేమ చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిగా డాక్టర్ శ్రీధర్

**భద్రాచలం, నవంబర్ 28,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారిగా డాక్టర్ శ్రీధర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ హైదరాబాద్ నుంచి జిల్లాకు ముగ్గురు డిప్యుటీ సివిల్ సర్జన్లను కేటాయించారు. ఇందులో డాక్టర్ శ్రీధర్‌ను డిప్యుటీ డీఎంఅండ్‌హెచ్‌వోగా నియమించారు. దీంతో ఆయన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టారు.

# స్వర్ణభద్రకవచాలతో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

- స్వామి వారిని దర్శించుకున్న భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయమూర్తి దంపతులు



**భద్రాచలం, నవంబర్ 28,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శుక్రవారం సందర్భంగా స్వర్ణభద్రకవచాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే శ్రీ సీతారామచంద్రస్వామి వారిని భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయస్థానం న్యాయమూర్తి శివనాయక్ నూతన దంపతులు దర్శించుకున్నారు. సందర్భంగా వారు స్వామి వారి నిత్యకల్యాణంలో పాల్గొనడంతో అంతరాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేయడంతో పాటు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. అదేవిధంగా స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది.

# స్వచ్ఛభారత్ నువ్వెక్కడ...

- చుంచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట అంత చెత్త





**కొత్తగూడెం,నవంబర్ 28 (ప్రజాజ్యోతి ):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తు, వాటికి నిధులు కేటాయించి అమలుపరుస్తూ ఉంటే, అధికారులకు ఆ పట్టింపు లేకుండా పోయింది. ఊర్లో బాగు దేవుడుకి ఎరుక కనీసం వారు ఉండే ప్రదేశంలో అయినా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఆలోచన అధికారులకు లేకుండా ఉన్నది, అనడానికి సమక్కోశం లేదు. చుంచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట అంత చెత్తతో పేరుకుపోయినది, అధికారులు కార్యాలయం చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని, ప్రజలకు పరిశుభ్రత పై ఒక అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు పేర్కొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి:మహేష్ కుమార్ గౌడ్

- పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్న



**కొత్తగూడెం, నవంబర్ 28 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎంపికైన తోట దేవిప్రసన్న శుక్రవారం హైదరాబాదులో పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ ను కలిసి మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఎంతో నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు మహేష్‌కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ భద్రాద్రి డీసీసీ అధ్యక్షులు తోట దేవిప్రసన్న ను అభినందించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నాయకుల్ని అందరిని కలుపుకొని వెళ్ళాలని, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని, పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా కార్యాచరణ తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఆమె వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలి





**ఇల్లందు, నవంబర్ 28, ప్రజాజ్యోతి:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు కోరారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తెలియజేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలను చైతన్యపరిచి ఓట్లు వేసేలా చూడాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మాటలు చెప్పకుండా చేతుల్లో చూపించడం జరుగుతుందని విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఇల్లందు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు కిన్నెర నర్సయ్య, పూనెం సురేందర్, బండి ఆనంద్, ఆయా గ్రామ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానముగా స్వీకరించాలి

- కబడ్డీ పోటీలను ప్రారంభించిన డైరక్టర్ ఎల్.వి.సూర్యనారాయణ







**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 28 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం, రుద్రంపూర్ నందు శుక్రవారం నుండి 3 రోజులపాటు నిర్వహించే కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటలు (లీగ్ కమ్ నాకౌట్) ప్రారంభం అయ్యాయి. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం.షాలేం రాజు అధ్యక్షత వహించిన ఈ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, విశిష్ట అతిథులుగా డైరక్టర్(పి&పి) వెంకటేశ్వర్లు, డైరక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమల రావు, ఏఐటియూసి జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్‌టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్ విచ్చేశారు. ముందుగా పాఠశాలల విద్యార్థుల స్కౌట్స్ కలర్ పార్టీ వారు అతిథులని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ముఖ్య అతిథి సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేసి, బెలూన్ లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య, విశిష్ట అతిధులు ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ... 2025–26 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీలను (లీగ్ కమ్ నాకౌట్) సింగరేణి కొత్తగూడెం ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహ భావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ క్రీడా పోటీలలో గెలుపు ఓటములను సమానముగా తీసుకోవాలని తెలుపుతూ ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని లోని 8 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, ఈసిఎల్, ఎన్‌సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్, డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు ఎటువంటి గాయాలు తగలకుండా జాగ్రతలు తీసుకుంటూ, స్నేహభావం తో ఈ 3 రోజుల కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని కోరారు. జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతన జరిగిన ఈ కబడ్డీ ఆటల పోటీలలో డైరక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్( పి&పి) వెంకటేశ్వర్లు, డైరక్టర్ (ఈ&ఎం) ఎం.తిరుమల రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎం.వి.నరసింహా రావు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్, ఎస్ఓ టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్య నారాయణ రాజు, ఏజిఎం(సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం (పర్సనల్) లు జీ.వి. మోహన్ రావు, కేసా నారాయణ రావు, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ.ఉపేంద్ర బాబు, అధికారులు, యూనియన్ నాయకులు, స్పోర్ట్స్ ఆఫీసర్ కే.సునీల్, సూపర్వైజర్ లు, పర్సనల్, ఎస్&పిసి, ఈ&వేం, సివిల్ శాఖల సిబ్బంధి, 8 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆయుధాలను వదిలేస్తాం

- జనవరి ఒకటి 2026 వరకు గడువు కోరిన మావోలు
- మావోయిస్టు ప్రతినిధి అనంత్ పేరున లేఖ విడుదల

**చర్ల, నవంబర్ 28: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్ , మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మావోయిస్టు ఎంఎంసి జోన్ నుండి ఆ సంస్థ ప్రతినిధి అనంత్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, జోన్‌లో చురుకుగా ఉన్న నక్సలైట్లందరూ జనవరి 1 నుండి సాయుధ కాల్పుల విరమణను పాటిస్తారని ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితిపై అంతర్గత చర్చలు విశ్లేషణ తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు మావోయిస్టులు గురువారం లేఖ విడుదల చేసారు. క్రియాశీల నక్సలైట్లు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా తమ తదుపరి చర్యలను నిర్ణయించుకోవాలని ప్రతినిధి ఒక ప్రెస్ నోట్ లో విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంస్థాగత బలం మరియు సమిష్టి నిర్ణయం తీసుకోవడం ఉత్తమ ఎంపికలని అనంత్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన పూనా మార్గెమ్ ప్రచారాన్ని అంగీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని, కానీ దానిని లొంగుబాటుగా చూడకూడదని నక్సల్ ప్రతినిధి స్పష్టం చేశారు. ప్రతినిధి ప్రకారం, ప్రభుత్వంతో చర్చలు లేదా ప్రక్రియలో పాల్గొనడం అనేది వ్యూహాత్మక చర్య అవుతుంది అని లొంగుబాటు వంటి నిర్ణయం కాదు అని అన్నారు అంతర్గత కమ్యూనికేషన్ సమన్వయం కోసం ఆ సంస్థ ఒక ఓపెన్ రేడియో ఫ్రీక్వెన్సీ నంబర్‌ను కూడా విడుదల చేసింది. నక్సలైట్లు తమలో తాము సంభాషించుకోవడానికి సమన్వయం చేసుకోవడానికి ఈ ఫ్రీక్వెన్సీని ఉపయోగిస్తారు. వారు తమ సంబంధాలను విస్తరించుకునే ప్రభుత్వం ఏ ప్రభుత్వం వారికి ఎక్కువ "శ్రద్ధ" లేదా ప్రాముఖ్యతను ఇస్తుందనే దానిపై ఆధారపడి ఉంటుందని ప్రతినిధి సూచించారు.






### ఆయుధాలు వదులుకోవడం ప్రజాద్రోహం కాదు: అనంత్

ప్రస్తుత పరిస్థితుల్లో ఆయుధాలు చేపట్టడం పోరాటాన్ని కొనసాగించడం సంస్థకు లేదా ప్రజలకు మంచిది కాదని అనంత్ ఆ ప్రెస్ నోట్ లో పేర్కొన్నారు. "ఆయుధాలు వదులుకోవడం ప్రజలకు ద్రోహం చేయటం కాదు అని ప్రస్తుత కాలం పోరాటానికి అనుకూలంగా లేదు అని ఆయుధాలు ఒక మార్గం, ముగింపు కాదు" అని ఆయన మాటల్లో చెప్పారు. ఈ ప్రకటన నక్సలైట్ల మునుపటి భావజాలం నుండి ఒక పెద్ద మార్పుగా పరిగణించబడుతోంది. ఈ ప్రధాన ప్రకటన తర్వాత భద్రతా సంస్థలు తమ నిఘాను పెంచాయి. వారు ప్రెస్ నోట్ యొక్క వాస్తవికతను ధృవీకరిస్తున్నారు క్షేత్రస్థాయిలో కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్నారు. కాల్పుల విరమణ ప్రకటన చేసినప్పటికీ, భద్రతా దళాలు తమ జాగ్రత్తలను తగ్గించడం లేదు, దీనిని వ్యూహాత్మక మార్పుగా భావిస్తున్నారు .ఈ ప్రకటన తర్వాత, ఈ ప్రాంతంలో ఈ చర్య గురించి చర్చలు తీవ్రమయ్యాయి. ఈ చర్య సంస్థ బలహీనపడే స్థితిని సూచిస్తుందా లేదా ఒక పెద్ద వ్యూహాత్మక మార్పుకు నాంది పలికిందా అని చర్చించుకుంటున్నారు .

## నేతాజీ యువజన సంఘం సేవలు భేష్

- మెజిస్ట్రేట్ రాజమల్లు, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి
- పాల్వంచలో నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ.

**పాల్వంచ(టౌన్), నవంబర్ 28(ప్రజా జ్యోతి):** సమాజహితాన్ని లక్ష్యంగా పెట్టుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేతాజీ యువజన సంఘం సేవలు ప్రశంసనీయం అని కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు,ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచ లోని పెద్దమ్మతల్లి దేవాలయం,సి కాలనీ గేట్,పాల్వంచ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న నిరాశ్రయులకు రగ్గులు,బ్రెడ్,వాటర్ బాటిల్స్ మరియు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మెజిస్ట్రేట్ రాజమల్లు,డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ “చలికాలంలో రోడ్ల పక్కన నిద్రించే నిరాశ్రయులకు ప్రతి ఏడాది సేవ చేసేది నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ మాత్రమే. మానవసేవే మాధవసేవ అన్న భావంతో యువత ముందుకు రావాలి” అని అన్నారు.యువత తమ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న అభాగ్యులకు సాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిలాల్ నాయక్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు,జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష,సంఘ సభ్యులు ఏవి రాఘవులు,అబ్దుల్ రజాక్,జిల్లేపల్లి స్టాలిన్,సయ్యద్ అక్బర్,ఎండి బాబర్,ఓం ప్రకాష్,ముగిది



శ్రీరామ్, ఏం సంతోష్,చిమ్మి నాయుడు, దుర్గాప్రసాద్,ఏరువా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెచ్చే విధంగా ముక్కోటి ఏర్పాట్లుండాలి

- తెప్పోత్సవం, ఉత్తర ద్వారం వద్ద పనులు త్వరగా పూర్తి చేయాలి
- పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయి
- భద్రాద్రిలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**భద్రాచలం, నవంబర్ 28,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో డిసెంబరు 20 నుంచి ప్రారంభమయ్యే ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మిథిలా స్టేడియం, ఉత్తర ద్వారం, రామాలయం పరిసరాలు, ఆలయంలో అధికారులు ఏర్పాట్లు ఏ విధంగా చేపట్టేది, పనుల ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇంజనీరింగు పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిసెంబరు 10 వరకు ముక్కోటి ఏకాదశి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా తెప్పోత్సవం జరిగే గోదావరి పరిసరాలు,ఉత్తర ద్వారం వద్ద భక్తులకు సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, లక్ష మందికి పైగా హాజరయ్యే ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని అన్నారు. పట్టణంలో పారిశుద్య పనులు నిర్వహణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన కార్మికులను సైతం రప్పించాలని, రోడ్లు, సైడు కాల్వలను శుభ్రం చేయడంతో పాటు పారిశుద్య చర్యలను నిరంతరం పర్యవేక్షించేందుకు బాధ్యులను నియమించాలన్నారు. అలాగే రామాలయం పరిసరాల్లో విద్యుత్తు అలంకరణ, ఎల్ ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ఉత్సవాల సమయంలో నిరంతరాయంగా అన్నదానం అందజేయాలని తెలిపారు. హోటళ్ల నిర్వాహకులు, వసతి గదులు, లాడ్జీల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లను ప్రదర్శించాలని తెలిపారు. అలాగే ఈ ఏడాది గోదావరి ఒడ్డున నిర్వహించే ఏరు ఫెస్టివల్ నిర్వహణకు సంబంధించి సైతం చేపట్టే పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదర్ రావు, ఇంజనీరింగు ఈఈ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోనికి రావాలి

- యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్



**చర్ల, నవంబర్ 28:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం అవినీతి రహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోనికి రావాల్సిన ఆవశ్యకత ఉందని యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయాలలో యువత పాత్ర స్పష్టంగా వినిపిస్తూ ఉంది అని కొంతమంది యువత వ్యసనాలకు బానిసలై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు అని ఓట్ ఫర్ బెటర్ సొసైటీ ఓట్ ఫర్ బెటర్ ఇండియా ఎంత అవసరమో ఓట్ ఫర్ బెటర్ యూత్ ఓట్ ఫర్ బెటర్ డెవలప్మెంట్ అనే నానుడిని ప్రజల్లో నికి తీసుకు వెళ్లేలా యువత కృషి చేయాలని ఆయన అన్నారు. దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు గ్రామాల అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో యువత అత్యధికంగా పోటీ చేసి గ్రామాభివృద్ధికి పాటుపడగలరని అప్పుడే మనం కలలు కన్న నిజమైన యువ భారత్ వికసిత్ భారత్ ని చూడగలమన్నారు. యువ మేధాశక్తితో మనం ప్రపంచాన్నే శాసించవచ్చు. ఎన్నో విలువైన ఆవిష్కరణలను సృష్టించి రాజకీయాలలో కూడా బలమైన ప్రత్యామ్నాయంగా యువత నిలబడాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.

## పర్యావరణం కోసం గ్రీన్ భద్రాద్రి చేస్తున్న సేవలు ప్రశంసనీయం

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి



**భద్రాచలం టౌన్, నవంబర్ 28(ప్రజాజ్యోతి )** గురువారం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో భద్రాచల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, మాట్లాడుతూ, మొక్కలు నాటడం అనేది గొప్ప విషయమని, గ్రీన్ భద్రాద్రి వారు గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, పట్టణంలో పచ్చదనాన్ని, ఆహ్లాద కరమైన వాతావరణం పంచుతున్నారని, ఈ మహోన్నత కార్యక్రమం వెనుక ఎంతో శ్రమ కష్టం ఉన్నాయని, విద్యార్థులు సైతం మొక్కలు నాటి, పర్యావరణ అభివృద్ధి కోసం పాటు పడాలని గ్రీన్ భద్రాద్రికి అభినందనలని, ప్రతీ ఒక్కరు తమవంతు భాద్యతగా మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, గ్రీన్ భద్రాద్రి పూర్వ అధ్యక్షులు జి. యస్. శంకరరావు, గోళ్ళ భూపతి రావు, గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, కళాశాల ఉపన్యాసకులు భారతి, రాజేశ్వరి, సామ్రాజ్యం, రత్నం, గరుడాచలం,భోదనేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రివేణి కళాశాల విద్యార్థి అండర్ 14 క్రికెట్ జట్టుకు ఎంపిక




**భద్రాచలం టౌన్, నవంబర్ 28(ప్రజాజ్యోతి )** భద్రాచలం పట్టణం లోని ప్రభు త్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 క్రికెట్ జట్టు ఎంపికల్లో భాగంగా భద్రాచలం త్రివేణి కళాశాల విద్యార్థి మడిపల్లి నిపున్ ఎంపికయ్యాడు. ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 14 క్రికెట్ జ ట్టు ఎంపికలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థు లు పాల్గొన్నారు. త్రివేణి కళాశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మడిపల్లి నిపున్ జిల్లా జట్టుకు ఎంపిక కావడంతో కళాశాల యాజమాన్యం అతనిని అభినందించారు. తదుపరి జిల్లా స్థాయి పోటీలు ఎక్కడ జరిగేది త్వరలోనే తెలియజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## సింగరేణిలో కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలకు శుభారంభం

- క్రీడాస్ఫూర్తితో గెలుపోటములను స్వీకరించాలి : ఎల్.వి. సూర్యనారాయణ



**సింగరేణి, నవంబర్ 28, ప్రజాజ్యోతి :** సింగరేణి ఆధ్వర్యంలో కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ లీగ్ కమ్ నాకౌట్ పోటీలు శుక్రవారం రుద్రంపూర్లోని ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రారంభించేందుకు ప్రధాన అతిథిగా విచ్చేసిన సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ జ్యోతిని వెలిగించి, ఒలింపిక్ పతాకాన్ని ఆవిష్కరించి పోటీలకు శ్రీకారం చుట్టారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డైరక్టర్ (పి & పి) వెంకటేశ్వర్లు, డైరక్టర్ (ఈ & ఎం) తిరుమలరావు, ఏఐటీయూసీ జీఎస్ రాజ్‌కుమార్, ఐఎన్టీయూసీ జీఎస్ త్యాగరాజన్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ నరసింహారావు, జీఎం (పర్సనల్–వెల్ఫేర్ & సిఎస్ఆర్) జీవీకిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్కౌట్స్ కలర్ పార్టీ అతిథులకు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చి ఆహ్వానించింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ, సింగరేణి కొత్తగూడెం ఏరియా కోల్ ఇండియా స్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక సమతౌల్యాన్ని పెంచే శక్తి కలిగి ఉన్నాయని, క్రీడల్లో పాల్గొనే ఆటగాళ్లు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలని సూచించారు. ఎనిమిది బొగ్గు సంస్థల జట్లు ఒకే వేదికపై పోటీపడుతుండడం స్నేహభావానికి, ఆరోగ్యకరమైన పోటీ భావనకు నిదర్శనమని పేర్కొన్నారు. క్రీడాకారులు ఎటువంటి గాయాలు తగలకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, పరస్పర గౌరవంతో ఈ క్రీడా వేడుకను విజయవంతం చేయాలని అధికారులు సూచించారు. కబడ్డీ పోటీలు సంస్థల మధ్య అనుబంధాన్ని పెంచడమే కాకుండా, సింగరేణి సంస్థ క్రీడా సంస్కృతికి ప్రతీకగా నిలుస్తున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు, గుర్తింపు సంఘాల నాయకులు, ఏరియా అధికారులు, యూనియన్ ప్రతినిధులు, స్పోర్ట్స్ శాఖ, పర్సనల్, సివిల్, ఈ&ఎం, ఎస్&పిసిల సిబ్బంది, అలాగే ఎనిమిది బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో గ్యాస్ వాడకం పై అవగాహన సదస్సు



**పాల్వంచ(టౌన్),నవంబర్ 28(ప్రజా జ్యోతి):** పాల్వంచలోని తెలంగాణ మైనార్టీ బాలికల జూనియర్ కళాశాలలో గ్యాస్ సేఫ్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు.గృహఎల్పీజీ వాడకంలో జాగ్రత్తలు,ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు గురించి పౌరసరఫరాల సంస్థ నవభారత్ హెచ్‌పి గ్యాస్ మేనేజర్ అనంతుల లక్ష్మీనారాయణ,నరేష్, మెకానిక్ ప్రకాశ మరియు డెలివరీ బాయ్స్ సమగ్రంగా వివరించారు.విద్యార్థులకు గ్యాస్ సిలిండర్ అమరిక,లీకేజీ గుర్తించే విధానం, వాల్వ్ వినియోగం,స్టవ్ చుట్టూ పాటించాల్సిన భద్రతా చర్యలు, కిచెన్‌లో ఉండాల్సిన చిన్నపాటి సేఫ్టీ పరికరాల ప్రాముఖ్యతపై ప్రదర్శన ఆధారంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బీపాషా,అధ్యాపకులు రాధ, సుమలత,వీనస్,శ్రీవాణి,పార్వతి, వార్డెన్ అస్మా మరియు కుక్స్ పాల్గొన్నారు.

## కొత్తగూడెం యువకుడి పాటను ఆవిష్కరించిన జిల్లా జడ్జి



**కొత్తగూడెం ,నవంబర్ 28(ప్రజా జ్యోతి ):** కొత్తగూడెం యువ ప్రతిభావంతుడు సచిన్ కమల్ స్వీయ దర్శకత్వంలో రూపొందించిన 'నీతో డిచ్చుక్‌డిచ్చుక్' పాటను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ శుక్రవారం ఆవిష్కరించారు.సచిన్ కమల్ ప్రతిభను అభినందించిన ముఖ్య అతిథులు,యువ కళాకారులకు ఇలాంటి అవకాశాలు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, అల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రమేష్‌కుమార్ మక్కాడ్, అరికల రవికుమార్,పిట్టల రామారావు,అప్పుల ప్రసాద్, గడదాసు నాగరాజు,గుడిపల్లి మహేష్,ఉప్పుశెట్టి సునీల్,కాసాని రమేష్,దేవదాస్,దూదిపాల రవికుమార్ తదితరులతో పాటు కోర్టు సిబ్బంది డికొండ రవికుమార్,షేక్ సద్దాం, ఖసిరాం,సత్యనారాయణ, రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

## నామినేషన్ లో బ్యాంకు అకౌంట్ సమస్యను పరిష్కరించండి



**చర్ల, నవంబర్ 28: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఎస్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండల వ్యాప్తంగా ఎన్నికల నామినేషన్లు వేసే సందర్భంలో నామినేషన్ పత్రానికి జతపరచవలసిన బ్యాంక్ అకౌంట్ ప్రక్రియ సమస్యాత్మకంగా మారిందని గందరగోళంగా తయారైందని ఎన్నికల అధికారులు నూతన బ్యాంక్ అకౌంటు కచ్చితంగా జత పరచాలని చెబుతుండగా బ్యాంకు మేనేజర్లు ఒకసారి గతంలో బ్యాంక్ ఎకౌంట్ ఉంటే నూతన బ్యాంక్ ఎకౌంటు ఇవ్వమని చెబుతున్నారని దీని కారణంగా బ్యాంక్ అకౌంట్ ని తీసుకోలేని పరిస్థితిలో పోటీ దారులు ఉన్నారని అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం తక్షణమే ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్పందించి బ్యాంక్ అకౌంట్లో సమస్యను పరిష్కరించాలని బ్యాంకు మేనేజర్లతోటి మాట్లాడాలని అన్నారు ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు పడిగల వెంకటే, ఉపాధ్యక్షులు చన్నం మోహన్ పార్టీ మండల కోశాధికారి ఎస్కే జహీరుద్దీన్ భాష పార్టీ ప్రధాన కార్యదర్శి సోయం శ్రీమూర్తి సీనియర్ నాయకులు గుర్రాల దుర్గ భవాని,కొండ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించిన మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు,ప్రముఖ వైద్యులు డా. ప్రవీణ్ రెడ్డి

- **శ్రీ కనకదుర్గ దేవస్థానంలో ప్రత్యేక పూజలు**



**పాల్వంచ(టౌన్),నవంబర్ 28(ప్రజా జ్యోతి ):** కేశవాపురం–జగన్నాధపురం గ్రామాల్లోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి )లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు,కొత్తగూడెం ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.పూజల అనంతరం దేవస్థాన వేదపండితులు,అర్చకులు వారికి ఆశీర్వచనాలు అందించి అమ్మవారి శేషవస్త్రం,ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమాలు దేవస్థానం కార్యనిర్వహణాధికారి మరియు పాలక మండలి పర్యవేక్షణలో నిర్వహించబడినట్లు దేవస్థానం ఒక ప్రకటనలో వెల్లడించింది.భక్తులు ఆలయ కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా దేవస్థానం విజ్ఞప్తి చేసింది.

## లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చర్యలు

**ఇల్లందు, నవంబర్ 28, ప్రజాజ్యోతి:** లైసెన్స్ లేకుండా వ్యాపారాలు రైతులు పండించిన పంటలు, ధాన్యాలను కొనుగోలు చేస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామంలో లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న ఓ వ్యాపారికి నిర్మాణ వ్యాపారికి జరిమానా విధించారు. ఖమ్మం కు చెందిన ధాన్యం వ్యాపారి కె వెంకటనారాయణ వద్ద నుంచి మార్కెట్ ఫీజ్ రూ. 2800, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసినందుకు సదరు వ్యాపారికి రూ. 10 వేలు జరిమానా విధించినట్లు గ్రేడ్ 3 కార్యదర్శి తెలిపారు. ప్రతి ఒక్క వ్యాపారి లైసెన్స్ ఉంటేనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. అదేవిధంగా టేకులపల్లి లో లైసెన్స్ లేని పత్తి వ్యాపారికి కూడా జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మయ్య, రంజిత్, మధు, సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# పదిమంది మావోయిస్టులు లొంగుబాటు

- **జిరామ్ దాడి సూత్ర ధారి శ్యామ్ దాదా లొంగుబాటు**
- **శ్యామ్ దాదాపై 25 లక్షల రివార్డ్**
- **లొంగిపోయిన మావోయిస్టులపై 65 లక్షల రివార్డు**



**చర్ల, నవంబర్ 28 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రాన్ని ఛత్తీస్గఢ్ లోని జగదల్పూర్ లో శుక్రవారం పదిమంది మావోయిస్టు పోలీసులు ఎదుటలొంగిపోయారు. ఛత్తీస్ గఢ్ లో నక్సలిజం బలహీనపడుతూనే ఉంది. శుక్రవారం బస్తర్ పోలీసులు మరో పెద్ద విజయాన్ని సాధించారు. పూనా మార్గం: పునరావాసం నుండి పునరుజ్జీవనం చొరవ కింద మొత్తం 10 మంది హార్డ్ కోర్ మావోయిస్టు కేడర్లు లొంగిపోయారు వారు జనజీవన ప్రవంతిలోకి తిరిగి వచ్చారు.లొంగిపోయిన మావోయిస్టులలోఅత్యంత ప్రముఖమైన పేరు చైతు అలియాస్ శ్యామ్ దాదా, ఇతను జిరామ్ వ్యాలీ దాడికి ప్రధాన సూత్రధారి మరియు డి కె ఎస్ జెడ్ సి (దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ) సీనియర్ సభ్యుడు. అతనిపై 25లక్షల రూపాయల రివార్డును ప్రకటించారు. చైతు తన ఏ కె –47 రైఫిల్ తో పోలీసులకు లొంగిపోయాడు.

**లొంగిపోయిన వారిలో రివార్డ్ కలిగిన నక్సలైట్ల జాబితా:**

చైతు అలియాస్ శ్యామ్ దాదా – డి కె ఎస్ జెడ్ సి సభ్యుడు, రివార్డ్ 25 లక్షలు,సరోజ్ – డి వి సి ఏం రివార్డు రూ. 8 లక్షలు రివార్డ్ ,భూపేష్ అలియాస్ సహాయక్ రామ్, ప్రకాష్, కమలేష్అలియాస్ జిత్రు, జనని అలియాస్ రిమతి కశ్యప్, సంతోష్ అలియాస్ సన్ను, నవీన్ – ఏ సి ఏం /యాక్టివ్ క్యాడర్ రాంశిల జయతి కశ్యప్ –ప్రధానమంత్రి (రక్షణ మిలిషియా )వారందరికీ మొత్తం రూ.65 లక్షల రివార్డు ప్రకటించారు.బస్తర్ లోని లాల్ బాగ్ లోని పోలీస్ కోఆర్డినేషన్ సెంటర్ లోని శౌర్య భవన్ లో లొంగుబాటు కార్యక్రమం జరిగింది, దీనికి ఐజిపి బస్తర్, ఎస్పీ బస్తర్, కేంద్ర భద్రతా దళాల అధికారులు, సమాజంలోని సీనియర్ పౌరులు మరియు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.జనజీవన ప్రవంతిలోకి తిరిగి వచ్చిన నక్సలైట్లకు రెడ్ కార్పెట్ స్వాగతం పలికి, రాజ్యాంగ పుస్తకం, పుష్పగుచ్ఛం అందజేశారు.దాదాపు 60 ఏళ్ల వయసున్న శ్యామ్ దాదా, అలియాస్ గిరి రెడ్డి (పవన్ దా రెడ్డి) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో నిష్ణాతుడిగా పరిగణించబడ్డాడు. అతను టాబ్లెట్ లు, ల్యాప్ టాప్ లు, సోలార్ ప్యానెల్ లు, టచ్ స్క్రీన్ మొబైల్ ఫోన్లు వాకీటాకీలను కూడా కలిగి ఉన్నాడు, అడవిలో నివసిస్తున్నప్పుడు కూడా అతను తన కార్యాచరణ నెట్ వర్క్ ను బలోపేతం చేయడానికి వీటిని ఉపయోగించాడు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

- **వ్యక్తికి తీవ్ర గాయాలు.**
- **కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు.**





**జూలూరుపాడు నవంబర్ 28 ప్రజాజ్యోతి :** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం మాచినేని పేట గ్రామల మధ్య శుక్రవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని మాచినేనిపేట తండా గ్రామపంచాయతీ గిద్దలగూడెం గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి బానోత్ వీరు పని ముగించుకొని మాచినేనిపేట తండా గ్రామం నుండి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళుతుండగా కొమ్ముగూడెం మాచినేని పేట గ్రామాల మధ్య ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారిపై కొత్తగూడెం వైపు నుండి ఖమ్మం వెళుతున్నకారు ద్విచక్ర వాహనాన్నిఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడుకి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వీరుని చికిత్స నిమిత్తం కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జూలూరుపాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## కూటమి అభ్యర్థిగా హరిచంద్ర నాయక్ ఎంపిక

**భద్రాచలం టౌన్, నవంబర్ 28(ప్రజాజ్యోతి )** రాబోయే డిసెంబర్ 11న జరగనున్నతెలంగాణ రాష్ట్రపంచాయతీ ఎన్నికల్లో భద్రాచలం పంచాయతీ కూటమి అభ్యర్థిగా హరిచంద్ర నాయక్ ని బీజేపీ ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని టీడీపీ, జనసేన పార్టీలు కూడా సమర్థించడంతో మూడు పార్టీల సంయుక్త అభ్యర్థిగా ఆయనను ఎంపిక చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మూడు పార్టీల నాయకులు హరిచంద్ర నాయక్ ని అభినందించారు. అలాగే రేపు ఉదయం 10.30గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమై, జూనియర్ కాలేజ్, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఎండీఓ కార్యాలయం వరకు నామినేషన్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నుండి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కుంజా ధర్మారావు, పసుమర్తి సతీష్, ముత్యాల శ్రీనివాస్, టీడీపీ నుండి కొడాలి శ్రీనివాసరావు, కుంచాల రాజారామ్, కోనేరు రాము, చిట్టిబాబు, కంభంపాటి సురేష్, జనసేన పార్టీ నుండి బండి రాంప్రసాద్ తదితరులు పాల్గొని అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించండి

- **ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు పలు సూచనలు చేసిన సీఐ నాగరాజు**
- **సర్పంచ్ నామినేషన్ కేంద్రాల పరిశీలించిన సిఐ నాగరాజు, ఎస్ ఐ అఖిల**

**అశ్వారావుపేట, నవంబర్ 28, ప్రజాజ్యోతి :** మండలంలో డిసెంబర్ 14వ తేదీ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న గ్రామ పంచాయతీలకు నారంవారి గూడెం కాలనీ, జమ్మిగూడెం, ఉట్లపల్లి అనంతారం, వినాయకపురం, తిరుమలకుంట, నందిపాడు, కన్నాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయలలో ఈనెల 30వ తేదీ నుంచి మూడు రోజులపాటు నామినేషన్ లను అధికారులు స్వీకరించనున్నారు. నామినేషన్ స్వీకరించనున్న సెంటర్ లను అశ్వారావుపేట సిఐ నాగరాజు,ఎస్సై అఖిల తో పాటు సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండల పౌరులు మోడల్ కోడ్ అఫ్ కాంటాక్ట్ ను అనుసరించలన్నారు. నామినేషన్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అందువలన స్థానిక ప్రజలు నాయకులు గుంపులు, గుంపులుగా ఉండకూడదని నినాదాలు, ధర్నాలు చేయకూడదని పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే డయల్ 100 సేవలను వినియోగించుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



